క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు పేర్ని, కైలే



చిలకలపూడి(మచిలీపట్నం): ఇటీవల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి. రాజాబాబును బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శుక్రవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం వీరు ఆయా నియోజకవర్గాల పరిధిలోని సమస్యలపై చర్చించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల పెద్ద వంతెన వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన మజ్జిగ చలివేంద్రాన్ని సర్పంచ్ పాతూరి రమేష్ శుక్రవారం ప్రారంభించారు. బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ కొద్ది రోజుల నుంచి ఎండలు బాగా పెరగటంతో వేసవి తాపానికి ఉపశమనంగా మజ్జిగను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు పల్లా అరవింద్, గ్రామ సచివాలయ కన్వీనర్ మెండెం ఎలియా, స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు పడాలి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



ముదినేపల్లి రూరల్: విద్యాసంవత్సరం ముగుస్తున్నందున మండలంలోని వాడవల్లి ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు రేహానా బేగం ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు కే శ్రీనివాసరావు, ఎం.సాయిలక్ష్మి, కే సుమతి, జి. భువనేశ్వరీ దేవి, పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి




ముదినేపల్లి రూరల్: అభివృద్ధి పనులు శరవేగంతో సాగాలని మండల ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ ఈఈ ఎంవీ రమణమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఎంపీడీవో పీ.మల్లీశ్వరి ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామ సభలో బడ్జెట్‌పై చర్చ

కైకలూరు: గ్రామ సభలు ప్రజల గొంతుకగా పనిచేస్తాయని వదర్లపాడు, రామవరం పంచాయతీ సెక్రటరీ ఏ.వెంకటేశ్వరరావు చెప్పారు. రెండు గ్రామాల్లో గ్రామ సభలు శుక్రవారం జరిగాయి. రామవరం పంచాయతీలో సర్పంచ్ గరికిముక్కు మరియమ్మ హాజరయ్యారు. వార్షిక బడ్జెట్, ఆడిట్‌పై చర్చించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ గ్రామ సభలకు 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదయిన ప్రతి ఒక్కరూ హాజరుకావచ్చన్నారు.

నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జిగా రాజశేఖర్



పామర్రు: పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జిగా చాత్రగడ్డ రాజశేఖర్‌ను శుక్రవారం నియమించారు. కృష్ణా జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుడు, అవనిగడ్డ నియోజకవర్గ సీనియర్ నాయకులు రాజశేఖర్‌ను పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుకు, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసే దేవానంద్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గుత్తి కొండ శ్రీరాబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో పార్టీని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

సమన్వయంతో పనిచేయండి

- జేసీ అపరాజితాసింగ్
- జగనన్న కాలనీల్లో మౌలిక వసతులపై సమీక్ష
- పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే కైలే



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అపరాజితాసింగ్, చిత్రంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయలలో నియోజకవర్గంలోని రెవెన్యూ, మండల పరిషత్, సర్వే తదితర శాఖల అధికారులతో జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలపై సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 106 గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఉన్న సమస్యలను అధిగమించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాల్లో కోర్టు సమస్యల కారణంగా జగనన్న కాలనీల ఏర్పాటుకు ఆలస్యం అవుతోందన్నారు. ఆ సమస్యను సత్వరమే అధిగమించి ఆయా గ్రామాల్లో జగనన్న కాలనీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీలో తాగు నీటి అవసరాల కోసం బోర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, గృహ నిర్మాణాల పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు, లెవలింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు.

జగనన్న కాలనీల స్థలాల పరిశీలన

తాడంకి గ్రామంలో సమస్యాత్మకంగా ఉన్న జగనన్న కాలనీ స్థలాలను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. మరో కాలనీకి అనుబంధంగా కొత్తగా కొనుగోలు చేసే పొలాలను చూశారు. మండలాల్లో కొన్ని భూములను స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఉయ్యూరు ఆర్డీవో విజయ్‌కుమార్, హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ శివరామకృష్ణ, పీఆర్‌డీ ఈఈ శ్రీనివాసరావు, తహసీల్దార్లు వీవీ భరత్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, సత్యనారాయణ, శివయ్య, నాగభూషణం, ఎంపీడీవోలు వై.రామకృష్ణ, సుధా ప్రవీణ్, నాంచారరావు, రాజేశ్వరీ, పామర్రు మండల సర్వేయర్ పరీన్ సుల్తానా, ఐదు మండలాలకు చెందిన సర్వే అధికారులు, విద్యుత్‌శాఖ, మండలపరిషత్, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

వేసవి ఇబ్బందులపై దృష్టి పెట్టాలి

- ఆర్డీఓ పద్మావతి
- సమీక్ష సమావేశంలో అధికారులకు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ పద్మావతి, ఇతర అధికారులు

గుడివాడ టౌన్: ఎండ తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాలులో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, ఆరోగ్యశాఖ ఉద్యోగులు విధులపై దృష్టిపెట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇతర నాయకులతో చర్చించి ప్రధాన రహదారుల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తరుచూ చేపట్టాలని, పైప్ లైన్‌లో లీకులు లేకుండా చూడాలన్నారు. మండలాల్లోని పీహెచ్‌సీ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్‌లు, పోలీస్, ఫైర్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. డయేరియా బారినపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆశావర్కర్‌ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా అందజేయాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల వద్ద సంబంధిత డాక్టర్ల ఫోన్ సంబర్లు పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేయాలన్నారు. ఏ సమయంలో నైనా ఎవరికి ఇబ్బంది కలిగినా వారు స్పందించాలన్నారు. గతంలో స్థానికంగా సంభవించిన డయేరియాకు పారిశుద్ధ్య సమస్యే కారణమన్నారు. తిరిగి ఆ విధంగా సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ కమి షనర్ వి. మురళీకృష్ణ, గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు తహసీల్దార్‌లు కె. ఆంజనేయులు, భవన్నారాయణ, అబ్దుల్ రెహామాన్ మస్తాన్, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, గుడివాడ ఎంపీడీఓ ఏవీ రమణ, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్, సచివాలయ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆమె చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారని, వారికి దాహార్తి తీర్చేందుకు ఆర్డీఓ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేశామన్నారు. ఏఓ బి.శ్రీనునాయక్, డీటీ బాలాజి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై అధికారులు దృష్టిపెట్టాలని ఆర్డీఓ పద్మావతి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, హౌసింగ్ అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వాతావరణం ఇళ్ల నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇప్పిస్తున్నామని వీటిని లబ్ధిదారులకు చేరువయ్యేలా చూసి వారిని ప్రోత్సహింహించాలని ఆర్డీఓ కోరారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'



కైకలూరులో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో నిర్విరామంగా జరుగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ప్రజల్లో నమ్మకాన్ని కలిగించిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు 1, 4 సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డీఎన్నార్ శుక్రవారం హాజరయ్యారు. ఇంటింటికీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటి తలుపులు, సెల్‌ఫోన్లకు ఆయనే స్వయంగా సీఎం జగన్ స్టిక్కర్లను అంటించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. ఎంపీపీ అడివి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండరాజు, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, వార్డు సభ్యుడు తోట మహేష్, సమయం ఆంజనేయులు, నాయకులు షేక్ మూసా, ఎస్.డీ.బాషా, సురేష్, తులసి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



కైకలూరు: ఏలూరు ఎస్పీగా ఇటీవల విధుల్లో చేరిన డి.మేరీ ప్రశాంతిని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఏలూరు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కైకలూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలపై చర్చించారు.

పాఠశాల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకం ద్వారా పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిన్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక శ్రీ చైతన్య స్కూల్‌లో జరిగిన స్టార్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిల్లలు ఏ రంగంలో ఆసక్తి చూపుతున్నారనే విషయాన్ని తల్లిదండ్రులు ముందుగానే గుర్తించి అందుకు తగినట్లుగా ప్రణాళికతో చదివించాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువులు సాగిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కొడాలి నాని
- 31వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. శుక్రవారం స్థానిక 31వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు సమస్యను వివరించి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు, పెన్షన్‌ల తొలగింపు తదితర సమస్యలు ఆయన దృష్టికి తేగా సాంకేతిక లోపాలను సరిచేసి మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహరావు, వంగలపూడి కనకబాబు, చింతల భాస్కరరావు, మాదాసు వెంకట లక్ష్మీకుమారి, ఎం.శ్రీనివాస చక్రవర్తి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, మండలి హనుమంతరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కోడూరులో గడప గడపకు మన ప్రభుత్వం



కోడూరులో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కోడూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలుచేస్తున్నారన్నారు. ఈ పథకాల ద్వారా అన్ని కుటుంబాలు బలపడితే పరోక్షంగా రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో 13 వేల మందికి ఇళ్లస్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, ఎంపీటీసీ నర్రా వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నిమ్మగడ్డ భిక్షాలు, నాయకులు బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, బేతపూడి వెంకటరమణ, జాస్తి చంటి, శీలం రామకృష్ణ, రాచూరి కుమార్, పార్టీ సోషల్‌మీడియా మండల కన్వీనర్ పేర్ని పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ టౌన్: ముస్లిలకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అతి పవిత్రమైన రంజాన్ మాసాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్న ముస్లిం సోదరులకు అల్లాహ్ కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ప్రతి ఒక్కరూ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ప్రజా సేవలో సచివాలయ వ్యవస్థ కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ప్రజలకు సేవ చేయడంలో సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకంగా మారిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. వివిధ శాఖల పనితీరుపై మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని కోరారు. అనంతరం ప్రత్యేకాధికారులు వివిధ శాఖల పనితీరుపై సమీక్ష చేసి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏలూరు జిల్లా డ్వామా పీడీ అవరపల్లి రాము, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మధుసూధనరావు, ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, చెరుకువాడ బలరామరాజు, తహసీల్దారు బి.మురళీకృష్ణ, ఎంపీడీవో రామలింగేశ్వరరావు, ఏపీవో శరణ్, సెక్రటరీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ' పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు: మండల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వర్కరు పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని ఐసీడీఎస్ పామర్రు ప్రాజెక్టు సీడీపీవో భానుశ్రీ శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని కురుమద్దాలి–3లో ఒకటి, ఉంగ్రపూడిలో 1, రాపర్లలో–1 అంగన్‌వాడీ వర్కర్ల పోస్టులకు ఓసీ (ఓపెన్ కాంపిటిషన్) అభ్యర్థులు మే నెల ఒకటో తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలి. ఏ గ్రామంలో అంగన్‌వాడీ పోస్టుకు ఆ గ్రామానికి చెందిన వారు ప్రాజెక్టు కార్యాలయంలో ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మొవ్వ: ఐసీడీఎస్ మొవ్వ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ, చల్లపల్లి, ఘంటసాల మండలాల్లోని అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీవో పీ భానుమతి శుక్రవారం వెల్లడించారు. మొవ్వ మండలంలోని మొవ్వ–3వ కేంద్రంలో (బీసీఏ) , పెదపూడి–2వ కేంద్రంలో (జనరల్), చల్లపల్లి మండలం వెలివోలు–1లో (బీసీఏ), ఘంటసాల మండలంలో ఘంటసాల–7వ కేంద్రంలో (ఎస్సీ) ఒక్కొక్క పోస్టుకు దరకాస్తులు కోరుతున్నామన్నారు. అభ్యర్థులు మే ఒకటో తేదీలోగా స్వయంగా మొవ్వ ఐసీడీఎస్ కార్యాలయంలో తగిన ధ్రువపత్రాలతో అందజేయాలని తెలిపారు.

రంజాన్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్




అబ్దుల్‌రహమాన్ యూనుస్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: ఈ రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక పెద్ద మసీదులో నిర్వహిస్తున్న రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. మసీదు ఇమామ్‌కు నూతన వస్త్రాలను బహూకరించారు.

నియామక ఉత్తర్వులు అందజేత

స్థానిక మసీదు ఖాజీగా మహమ్మద్ అబ్దుల్‌రహమాన్ యూనుస్‌ను ఎంపిక చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అందజేశారు. నూతనంగా ఎంపికైన ఖాజీ పదవీ కాలం 10 సంవత్సరాలు కాలం ఉంటుందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావనను పెంపొందించాలని అన్నారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ముస్లిం నాయకులు ఆరిఫ్, ఖదీర్, ఎండీ జమీల్, హుస్సేన్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గుడివాడ టౌన్: గుడివాడ శాసన సభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) క్షేమంగా ఉండాలని అల్లా దీవెనలు ఆయనపై మెండుగా ఉండాలని ముస్లిం మైనార్టీలు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పవిత్ర రంజాన్ దీక్షలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 35 మసీదులలో ఉపవాస దీక్షల సందర్భంగా పంపిణీ చేసే గంజి ఖర్చుల నిమిత్తం రూ.17 లక్షలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయనకు ముస్లింలు అన్ని వేళలా అండగా ఉంటారని అన్నారు. నియోజకవర్గ ముస్లిం సంఘాల నాయకులు అబ్దుల్ రహీం, నూర్ అహ్మద్, ఖాదర్‌బేగ్, జిలాని, సలేహా, సర్దార్‌బేగ్, వలి, ఆలీం, అమీర్, షేక్ షకీర్, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆలీబేగ్, మత గురువులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ జయమంగళ, దూలం వినయ్

ముదినేపల్లి రూరల్: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక మసీదులో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జయమంగళ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత దూలం ఆదివినయ్‌కుమార్ మాట్లాడారు. రంజాన్ ప్రార్థనలు, ఉపవాసాల ద్వారా ఆత్మశుద్ధి జరుగుతుందన్నారు. ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, ఖాదర్‌బాషా, నిమ్మగడ్డ భిక్షాలు, బేతపూడి వెంకటరమణ, గూడపాటి వరప్రసాద్, రాచూరి కుమార్, గంటా కోటేశ్వరరావు, అనగాని రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు జంపన కోటయ్య, కోటే ప్రవీణ్, తహసీల్దార్ కే శ్రీనివాస్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఇమామ్‌లకు నూతన వస్త్రాల పంపిణీ



నూతన వస్త్రాలను బహూకరిస్తున్న జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు

పామర్రు(తోట్లవల్లూరు): రంజాన్ పండుగ సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో తోట్లవల్లూరు, ఐలూరు, పెనమలూరు, బొడ్డపాడు గ్రామాల్లో మసీదుల్లో పనిచేసే మత గురువులకు వైస్సార్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలార మ్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పీఎస్‌కోటేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ గొరిపర్తి సూర్యనారాయణలుపాల్గొన్నారు.